Truth of News
RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 159 | మంగళవారం | 25 నవంబరు 2025 | పేజీలు : 08 | వెల రూ.6.50



## వైభవంగా రథోత్సవం



7 లో

## శతజయంతి ఉత్సవాలు విజయవంతం

- సేవ చేసిన అందరి సహకారం మరువలేనిది
- జిల్లా అధికారుల సక్సెస్ మీట్ లో జిల్లా కలెక్టర్, ఎస్పీ

2 లో



# ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ కార్డు

### - వచ్చే జూన్‌లోగా జారీ - సమీక్షలో సీఎం చంద్రబాబు

**అమరావతి, సూర్యవాస్తవం:** రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ కార్డును జారీ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో సోమవారం నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ కుటుంబం ఒక యూనిట్‌గా ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్మెంట్ వ్యవస్థను అమలు చేయాలన్నారు. పభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు ,పౌరసేవల పర్యవేక్షణకు వీలుగా ఈ కార్డును రూపొందించాలన్నారు. రియల్ టైమ్ గవర్నెన్స్ నిర్వహిస్తున్న డేటా లేక్‌తో సమాచార సేకరణ జరగాలని సూచించారు. రాష్ట్రంలో పి4 వంటి అంశాలను అందులో చేర్చాలన్నారు. ఆర్టిజిఎస్ వద్ద సమాచారాన్ని ప్రామాణికంగా తీసుకుని ఇతర ప్రభుత్వ శాఖలు వినియోగించుకోవాలని తెలిపారు. స్టాటిక్ డేటా, డైనమిక్ డేటా వివరాలను కూడా ఎప్పటికప్పుడు నమోదు చేసేలా చూడాలన్నారు. వాక్సినేషన్, ఆధార్, ఎఫ్‌బిఎంఎస్ ఐడి, కుల ధృవీకరణ, పౌష్టికాహారం, రేషన్ కార్డులు, స్కాలర్‌షిప్, పెన్షన్లు సహా వేర్వేరు ప్రభుత్వ పథకాలు, సేవలకు సంబంధించిన వివరాలన్నీ ఈ కార్డులతో గుర్తించేలా చూడాలన్నారు. కేవలం పెన్షన్‌లు, రేషన్ వంటి పథకాల వివరాలకు మాత్రమే ఈ వ్యవస్థను పరిమితం చేయవద్దని, పౌరులకు చెందిన అన్ని వివరాలను నమోదు చేసేలా ఈ కార్డు ఉండాలని సూచించారు. సుపరిపాలనలో భాగంగా ఈ కార్డులతో అర్హులైన వారందరికీ పథకాలు అందించడంతోపాటు సులభంగా పౌరసేవలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. కొన్ని పథకాలకు లబ్ధిదారుల ఎంపికలో ఎదురవుతున్న సవాళ్లు కూడా ఈ వ్యవస్థతో పరిష్కారం అవుతాయని అన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో స్వర్ణాంధ్ర విజన్ యూనిట్‌తో కుటుంబ వివరాలు ఎప్పటికప్పుడు అప్‌డేట్ అయ్యేలా చూడాలని ఆదేశించారు. ఫ్యామిలీ కార్డును స్మార్ట్ కార్డుగా, వచ్చే ఏడాది జూన్‌లోగా జారీ చేయాలన్నారు. ఒకే కార్డు ద్వారా పౌరులు అన్ని ప్రభుత్వ సేవల్ని, పథకాలను

2 లో



# 201 పరుగులకే కుప్పకూలిన భారత్

### - దక్షిణాఫ్రికాకు 314 పరుగుల ఆధిక్యత

**గౌహతి, సూర్యవాస్తవం:** గువాహటి టెస్టు ఆశలూ సన్నగిల్లుతున్నాయి. టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 201 పరుగులకే కుప్పకూలడమే ఇందుకు ప్రధాన కారణం. క్రీజులో నిలవాల్సిన టాపార్డర్, మిడిలార్డర్ చెత్త ఆటతో పెవీలియన్‌కు చేరగా.. లోయర్ ఆర్డర్‌లో వాషింగ్టన్ సుందర్ (48), కుల్దీప్ యాదవ్(19) అద్భుతంగా పోరాడారు. ఈ జోడీ ఎనిమిదో వికెట్‌కు 72 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పింది. ఓవర్‌నైట్ స్కోర్ 9పరుగులతో సోమవారం మూడో రోజు ఆటను కొనసాగించిన భారతజట్టును దక్షిణాఫ్రికా పేసర్ మార్కో యాన్సెన్(6/48) నడి విరగ్గొట్టాడు. భారత్ బ్యాటర్లలో ఓపెనర్ యశస్వి జైస్వాల్ (58) ఒక్కడే అర్ధసెంచరీతో రాణించాడు. ఒకదశలో వికెట్ నష్టానికి 95 పరుగులతో మెరుగైన స్థితిలో ఉన్న భారత్.. ఆ తర్వాత 122/7తో పీకల్లోతు కష్టాల్లో పడింది. కేఎల్ రాహుల్ (22), సాయి సుదర్శన్ (15) విఫలమయ్యారు. ధ్రువ్ జురెల్ (0), రిషభ్ పంత్ (7), రవీంద్ర జడేజా (6), నితీశ్ కుమార్ రెడ్డి (10) ఘోరంగా నిరాశపర్చారు. కేవలం 27 పరుగుల వ్యవధిలో ఆరు వికెట్లు కోల్పోయి పలు విమర్శలను ఎదుర్కొంది. దీంతో దక్షిణాఫ్రికా 288 పరుగుల భారీ ఆధిక్యం సంపాదించింది. ఈ నేపథ్యంలో టీమిండియాను ఫాలో ఆన్ ఆడించాల్సిన ప్రొటీస్ కెప్టెన్ తెంబా బవుమా ఊహించని నిర్ణయం తీసుకున్నాడు. తామే రెండో ఇన్నింగ్స్ మొదలుపెడతామని తెలిపాడు. దీంతో దక్షిణాఫ్రికా సోమవారం నాటి మూడో రోజు ఆట ముగిసే సరికి ఎనిమిది ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 26 పరుగులు చేసింది. ఓపెనర్లు ర్యాన్ రికెల్టన్ 13, ఐడెన్ మార్క్రమ్ 12 పరుగులతో క్రీజులో నిలిచారు. ఫలితంగా మూడో



రోజు ముగిసేసరికి సౌతాఫ్రికా టీమిండియాపై తొలి ఇన్నింగ్స్‌లో ఓవరాల్‌గా 314 పరుగుల ఆధిక్యం సంపాదించింది. సౌతాఫ్రికా బౌలర్లలో మార్కో యాన్సెన్‌కి తోడు హార్మర్‌కు మూడు, కేశవ్ మహరాజ్ ఒక వికెట్ తీశారు.

**చరిత్ర సృష్టించిన యాన్సెన్..**

సౌతాఫ్రికా ఆల్‌రౌండర్ మార్కో యాన్సెన్ సరికొత్త చరిత్ర సృష్టించాడు. టీమిండియాతో టెస్టు మ్యాచ్‌లో అర్ధ శతకం బాదడంతో పాటు.. ఆరు వికెట్లు తీసిన తొలి ప్రొటీస్ ఆటగాడిగా నిలిచాడు. గువాహటి టెస్టు సందర్భంగా యాన్సెన్ ఈ ఘనత సాధించాడు. దీంతో భారత్‌ను 201 పరుగులకే ఆలౌట్ చేయడంలో కీలక పాత్ర పోషించాడు. ధ్రువ్ జురెల్(0), కెప్టెన్ రిషభ్ పంత్(7), రవీంద్ర జడేజా(6), నితీశ్ కుమార్ రెడ్డి(10) రూపంలో కీలక బ్యాటర్లను అవుట్ చేశాడు. ఆ తర్వాత కుల్దీప్ యాదవ్ (19), జస్‌ప్రీత్ బుమ్రా (5)లను వెనక్కి పంపి.. భారత జట్టు ఇన్నింగ్స్‌ను 201 పరుగులకే పరిమితం చేశాడు. ఈ క్రమంలో యాన్సెన్ అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకున్నాడు. టీమిండియాతో టెస్టు మ్యాచ్‌లో అర్ధ శతకం చేయడంతో పాటు.. ఒకే ఇన్నింగ్స్‌లో ఆరు వికెట్లు కూల్చిన తొలి సౌతాఫ్రికా క్రికెటర్‌గా చరిత్రకెక్కాడు. అంతేకాదు.. భారత్‌లో టెస్టు మ్యాచ్‌లో అత్యుత్తమ గణాంకాలు (6/48) నమోదు చేసిన విదేశీ లెఫ్టార్మ్ పేసర్ల జాబితాలోనూ యాన్సెన్ చేరాడు.

దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్ : 489పరుగులు

ఇండియా తొలి ఇన్నింగ్స్: జైస్వాల్ (సి)యాన్సెన్ (బి)హార్మర్ 58, రాహుల్ (సి)మార్‌క్రమ్ (బి)మహరాజ్ 22, సాయి సుదర్శన్ (సి)రికెల్టన్ (బి)హార్మర్ 15, ధృవ్ జురెల్ (సి)మహారాజ్ (బి)జాన్సెన్ 0, పంత్ (సి)వెర్రెయనె (బి)యాన్సెన్ 7, జడేజా (సి)మార్‌క్రమ్ (బి)యాన్సెన్ 6, నితీశ్ రెడ్డి (సి)మార్‌క్రమ్ (బి)యాన్సెన్ 10, సుందర్ (సి)మార్‌క్రమ్ (బి)హార్మర్ 48, కుల్దీప్ (సి)మార్‌క్రమ్ (బి)యాన్సెన్ 19, బుమ్రా (సి)వెర్రెయనె (బి)యాన్సెన్ 5, సిరాజ్ (నాటౌట్) 2, అదనం 9. (83.5ఓవర్లలో ఆలౌట్) 201 పరుగులు.

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

# ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ కార్డు

(మొదటిపేజీ తరువాయి)

అందేలా చూడాలని స్పష్టం చేశారు. ఆధార్ సహా అన్ని వివరాలు ఈ ఒక్క కార్డు ద్వారానే తెలిసేలా రూపొందించాలని సూచించారు. 2026 జనవరి నాటికి పూర్తి సమాచారాన్ని క్రోడీకరించాలన్నారు. ఈ సమీక్షలో సిఎస్ కె.విజయానంద్, ఆర్థిక, వైద్య ఆరోగ్య, గ్రామ, వార్డు సచివాలయ, పురపాకల, ప్రణాళిక శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ప్రజల్లోకి వెళ్లి మెరుగైన సేవలందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. సుపరిపాలనపై వచ్చే నెలలో ఎమ్మెల్యేలు, ఎంపీలకు ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహిస్తున్నామని తెలిపారు. సిబ్బందిలో పాలనాసామర్థ్యాలు పెరిగేలా, వారికి కూడా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వాతావరణం సహా 42 అంశాలతో త్వరలోనే అవేర్ యాప్‌ను విడుదల చేస్తామని ప్రకటించారు. సచివాలయంలో సోమవారం రియల్‌టైమ్ గవర్నెన్స్‌పై సీఎం సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ శాఖలు అందిస్తున్న సేవలను మరింత మెరుగ్గా, సులభంగా, విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని స్పష్టం చేశారు. ప్రజామోదం మేరకే మునిసిపాలిటీలు, కార్పొరేషన్లలో పనులు చేపట్టాలని, గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ సభల ఆమోదం తీసుకున్నాకే పనులు పూర్తి చేయాలని సూచించారు. 175 నియోజకవర్గాల్లో కెపాసిటీ బిల్డింగ్ జరగాలని తెలిపారు. మొక్క జొన్న, పత్తి, అరటి పంటల్లో తలెత్తిన సమస్యలను పరిష్కరించి రైతులకు ధర దక్కేలా చూస్తున్నామని చంద్రబాబు తెలిపారు. అర్థిక, ఆర్థికేతర అంశాలకు సంబంధించిన పనులను ప్రాధాన్య క్రమంలో పూర్తి చేయాలని ఆదేశించారు. నిరంతరం డేటా ఆధారంగా ప్రణాళికాబద్ధంగా నిర్ణయాలు తీసుకోవాలని, పౌర సేవలను అందించడంలో నిర్లక్ష్యం చూపేవారిపై కఠనంగా వ్యవహరిస్తామని సీఎం హెచ్చరించారు. వాతావరణ హెచ్చరికలు సహా 42 అంశాలపై నిరంతర సమాచారం అందించడం కోసం అవేర్ యాప్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లో ల్యాండ్ బ్రిడ్జి కనెక్టివిటీని పెంచాలని, సంక్షేమ హాస్టళ్లలోని తాగునీటి సదుపాయాలు, పరిశుభ్రతపై పర్యవేక్షణ నిరంతరం ఉండాలని, దీనిపైనా యాప్‌ను సృష్టించాలంటూ అధికారులకు సూచించారు. టీటీడీ తిరుమలలో భక్తులకు అందిస్తున్న సేవలు, రద్దీ నిర్వహణ, భద్రత వంటి అంశాలను అధ్యయనం చేసి రాష్ట్రంలో ఇతర దేవాలయాల్లో కూడా వర్తింపజేయాలన్నారు. వాయు కాలుష్యం తగ్గించేలా క్వాలిటీ సెన్సార్‌లను కాలుష్య నియంత్రణ మండలితో కలసి ఏర్పాటు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు.

## ముగిసిన రాష్ట్ర స్థాయి హాకీ టోర్నీ

### - విజేతలుగా బాలికల విభాగంలో తూర్పు గోదావరి, బాలుర విభాగంలో నెల్లూరు



**నక్కపల్లి (అనకాపల్లి) సూర్యవాస్తవం:** నక్కపల్లిలోని హాకీ క్రీడా మైదానంలో 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మూడు రోజులపాటు నిర్వహిస్తున్న బాల బాలికల అండర్ - 19 రాష్ట్ర స్థాయి హాకీ క్రీడా పోటీలు సోమవారం ఘనంగా ముగిశాయి. 13 జిల్లాల నుంచి 500 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. సోమవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో బాలికల విభాగంలో తూర్పు గోదావరి, విశాఖపట్నం జిల్లాల జట్లు తలపడగా 2-1తో తూర్పు గోదావరి జిల్లా జట్టు విజయం సాధించి ప్రథమ స్థానాన్ని దక్కించుకుంది. ద్వితీయ స్థానంలో విశాఖపట్నం నిలిచింది. తృతీయ స్థానం కోసం అనంతపురం - చిత్తూరు జిల్లాల జట్లు పోటీ పడగా 2-1తో అనంతపురం విజయం సాధించింది. బాలుర విభాగంలో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో నెల్లూరు - తూర్పుగోదావరి జట్లు పోటీ పడగా 3-0తో నెల్లూరు జట్టు విజయం సాధించి ప్రథమ స్థానంలోనూ, తూర్పుగోదావరి ద్వితీయ స్థానంలోనూ నిలిచాయి. తృతీయ స్థానం కోసం విశాఖపట్నం - కడప జిల్లాల జట్లు పోటీ పడగా 2-0తో విశాఖపట్నం జట్టు విజయం సాధించింది. విజేత జట్లకు అతిథులు ట్రోఫీలు, జ్ఞాపికలు అందజేశారు.

## శతజయంతి ఉత్సవాలు

# విజయవంతం

**శ్రీ సత్య సాయి బ్యూరో, సూర్య వాస్తవం:** భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాలను అంగరంగ వైభవంగా, సంపూర్ణ శాంతియుత వాతావరణంలో విజయవంతం చేయడంలో జిల్లా యంత్రాంగంతో పాటు పోలీస్ యంత్రాంగం సంయుక్తంగా అన్ని శాఖల సమన్వయంతో అద్భుతంగా పనిచేసిందని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ పేర్కొన్నారు.సోమవారం స్థానిక సాయి ఆరామంలో... భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించిన నేపథ్యంలో జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ సంయుక్త అధ్యక్షతన సక్సెస్ మీట్ నిర్వహించారు. భారీ స్థాయిలో జరిగిన శతజయంతి కార్యక్రమాల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజా సౌకర్యాలు, స్వచ్ఛత, వైద్య సేవలు తదితర విభాగాలలో అధికారుల పనితీరును, చేసిన కృషిని అభినందించారు.

**సమన్వయంతోనే ఈ ఘనోత్సవం సాధ్యమైంది: కలెక్టర్**

"శ్రీ సత్య సాయి శతజయంతి ఉత్సవాలు రాష్ట్ర స్థాయిలోనే కాక జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందేలా ప్రతి శాఖ సమన్వయంతో అద్భుతంగా నిర్వహించడంలో అధికారులు, సిబ్బంది ప్రతిభను ప్రదర్శించారు" అని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి ఆదేశాల మేరకు శతజయంతి ఉత్సవాలను రాష్ట్ర పండుగగా ప్రకటించడమే కాకుండా, ప్రభుత్వం నియమించిన గౌ. మంత్రుల బృందం స్వీయ పర్యవేక్షణలో, జిల్లాలోని ప్రజా ప్రతినిధులందరి సహాయ సహకారాలతో, రాష్ట్రస్థాయి ఉన్నత అధికారులు సూచనలు, సలహాలతో అధికారులందరూ సమన్వయంతో విజయవంతం చేసినందుకు అభినందనలు తెలియజేశారు. ఇదే స్ఫూర్తితో అన్ని శాఖల జిల్లా అధికారులు సమన్వయంగా జిల్లాను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు చిత్తశుద్ధితో



కృషి చేయాలన్నారు.

**5 వేల మందితో భద్రతా ఏర్పాట్లు అత్యుత్తమం: ఎస్పీ**

ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ మాట్లాడుతూ... "లక్షలాది మంది భక్తులు పాల్గొన్న సందర్భంలో ఎటువంటి అంతరాయం లేకుండా సమగ్ర భద్రతా చర్యలు విజయవంతమయ్యాయి. 5 వేల మంది పోలీసులతో పోలీసు విభాగం పూర్తిస్థాయి కట్టుదిట్టమైన పర్యవేక్షణ నిర్వహించిందని, ఇందులో విధుల నిర్వహణలో పాల్గొన్న ప్రతి పోలీస్ అధికారి, సిబ్బందికి, సహకరించిన జిల్లా కలెక్టర్, జేసి, వివిధ శాఖల అధికారులకు ధన్యవాదాలు, అభినందనలు తెలిపారు.

**జాయింట్ కలెక్టరు ఎం మౌర్య భరద్వాజ్ మాట్లాడుతూ....** జిల్లా యంత్రాంగంలోని అధికారులందరూ ఒక మంచి అవగాహనతో



సమన్వయంగా భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాలను విజయవంతానికి కృషి చేశారని తెలిపారు. ఈ వేడుకలను విజయవంతంగా నిర్వహించిన అధికారులందరినీ ఈ సందర్భంగా అభినందించారు. ఇక్కడ పనిచేయడం ఒక అదృష్టంగా భావిస్తున్నామని, ఒక మంచి కార్యక్రమం... జిల్లా స్థాయి అధికారులు అందరూ పాల్గొని ఉల్లాసంగా గడపడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు తమ అనుభవాలను సమావేశంలో వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ సూర్యనారాయణ రెడ్డి, ఆర్డీవోలు సువర్ణ, వివిఎస్ శర్మ, మహేష్, ఆనందకుమార్, డిఎఫ్ఓ చక్రపాణి, డిఆర్డిపి పీడి నరసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విజేతగా భారత మహిళల జట్టు

## ఫైనల్లో చైనీస్ తైపీపై గెలుపు



**ఢాకా, సూర్యవాస్తవం:** మహిళల కబడ్డీ ప్రపంచకప్ టైటిల్‌ను భారతజట్టు వరుసగా రెండోసారి కైవసం చేసుకుంది. సోమవారం జరిగిన ఉత్కంఠభరిత ఫైనల్లో భారతజట్టు 35-28 పాయింట్ల తేడాతో చైనీస్ తైపీని చిత్తుచేసింది. తొలి అర్ధ భాగం ముగిసేసరికి భారత్ 20-16తో ఆధిక్యంలో నిలిచిన భారత్.. ఆ తర్వాత అదేస్థాయి ప్రదర్శనను కనబర్చింది. మరో ఐదు నిమిషాల్లో ఆట ముగుస్తుందనగా భారత్ 29-24తో నిలిచింది. సంజూ దేవి సూపర్ రెయిడ్‌లో నాలుగు పాయింట్లు తెచ్చి సత్తా చాటగా.. సారథి రీతూ నేగి ట్యాకిల్‌కు యత్నించి గాయపడింది. ఇక సెకండాఫ్‌లోనూ భారత్ తమ పట్టును మరింత బిగించేందుకు ప్రయత్నించింది. అయితే, చైనీస్ తైపీ కూడా అంత తేలికగా తలొగ్గలేదు. చివరకు ఏడు పాయింట్ల తేడాతో గెలిచిన భారత్ వరుసగా రెండో టైటిల్‌ను దక్కించుకుంది. సమయం ముగియడానికి ఇంకా ఐదు నిమిషాలు ఉందన్న సమయంలోనూ చైనీస్ తైపీ పోరాట పటిమ కన బరిచింది. అయి తే, భారత జట్టు వారికి మరో అవకాశం ఇవ్వ లేదు. 35-28తో చైనీస్ తైపీని ఓడించి జగజ్జేతగా అవతరించింది. తద్వారా.. డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగిన భారత్.. వరుసగా రెండోసారి వరల్డ్‌కప్ టైటిల్ సొంతం చేసుకుంది. ఇప్పటికి ఓవరాల్‌గా ఐదు ప్రపంచకప్ టోర్నీ (3 పురుష, 2 మహిళలు)లు జరుగగా ఐదింట భారత్‌దే విజయం. తొలిసారిగా 2012లో నిర్వహించగా అప్పుడు కూడా భారత జట్టే ఛాంపియన్‌గా నిలిచింది.

**ఆఖరి వరకు అజేయంగా..**

గ్రూప్ దశలో భారత్ అన్ని మ్యాచుల్లోనూ గెలిచింది. గ్రూప్-'ఎ' నుంచి నాలుగుకు నాలుగు గెలిచి అజేయంగా నిలిచింది. మరోవైపు.. గ్రూప్-'బి'లో చైనీస్ తైపీ సైతం ఐదు మ్యాచ్‌లలోనూ గెలిచింది. ఇక సెమీ ఫైనల్లో భారత్ ఇరాన్‌ను 33-21 పాయింట్ల తేడాతో ఓడించగా.. మరో సెమీస్ మ్యాచ్‌లో చైనీస్ తైపీ బంగ్లాదేశ్‌పై 25-18 పాయింట్ల తేడాతో గెలిచింది. ఇలా ఇరుజట్లు ఫైనల్ చేరగా భారత్-చైనీస్ తైపీపై గెలుపొంది టైటిల్ సొంతం చేసుకుంది. కాగా ఈ మెగా కబడ్డీ ఈవెంట్లో మొత్తం పన్నెండు జట్లు పాల్గొన్నాయి. ఆసియా నుంచి భారత్, ఇరాన్, బంగ్లాదేశ్, చైనీస్ తైపీ, నేపాల్, థారులాండ్.. ఆఫ్రికా నుంచి కెన్యా, ఉగాండా, జాంజిబార్.. యూరోప్ నుంచి పోలాండ్, జర్మనీ.. దక్షిణ అమెరికా నుంచి అర్జెంటీనా పాల్గొన్నాయి.

## ఇల్లూరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ



**గార్లదిన్నె- సూర్య వాస్తవం:** గార్లదిన్నె మండలం ఇల్లూరు గ్రామం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నుండి ఆర్ట్ కాంపిటిషన్ నేషనల్ లెవల్ కి 132 మంది విద్యార్థులను ప్రిపేర్ చేయించడం జరిగింది. ఈ కాంపిటిషన్ నందు ప్రతి ఒక విద్యార్థి పార్టిసిపేషన్ సర్టిఫికెట్ పొందడం జరిగింది. ఒక విద్యార్థిని ఆర్ట్ మెరిట్ అవార్డ్ ట్రోఫీ సాధించింది. 17 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్ అవార్డ్ సాధించారు. 11 మంది విద్యార్థులు సిల్వర్ మెడల్ అవార్డ్ సాధించారు. 8మంది విద్యార్థులు బ్రోంజ్ మెడల్ అవార్డ్ సాధించారు. ఒక విద్యార్థి కన్సోలేషన్ ప్రైజ్ మరియు సర్ప్రైజ్ గిఫ్ట్ సాధించాడు అని హెచ్ ఎమ్ పి.వేణుగోపాల్ టీచర్స్ పిల్లల్ని అభినందించారు .

## వైయస్ జగన్మోహన్‌రెడ్డి పులివెందుల పర్యటన



**పులివెందుల, సూర్య వాస్తవం:** మూడు రోజుల పాటు మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ పులివెందుల పర్యటన నిర్వహిస్తున్నట్టు వైసిపి పార్టీ శ్రేణులు తెలిపారు.

25.11.2025 షెడ్యూల్

సాయంత్రం 4 గంటలకు పులివెందుల చేరుకుని క్యాంప్ ఆఫీస్‌లో రాత్రి 7 గంటల వరకు ప్రజాదర్బార్ నిర్వహిస్తారు, రాత్రికి అక్కడి నివాసంలో బస చేస్తారు.

26.11.2025 షెడ్యూల్

ఉదయం 9గంటలకు పులివెందుల వాసవి ఫంక్షన్ హాల్‌లో జరిగే వివాహానికి హాజరవుతారు, అక్కడి నుంచి బ్రహ్మణపల్లి చేరుకుని అరటి తోటలను పరిశీలించి అక్కడే అరటి రైతులతో మాట్లాడతారు. అక్కడినుంచి పులివెందుల చేరుకుని లింగాల మాజీ సర్పంచ్ మహేష్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శిస్తారు. ఆ తర్వాత మధ్యాహ్నం వేల్పులలో లింగాల రామలింగారెడ్డి నివాసానికి వెళతారు. అనంతరం అక్కడినుంచి పులివెందుల చేరుకుని క్యాంప్ ఆఫీస్‌లో రాత్రి 7 గంటల వరకు ప్రజాదర్బార్ నిర్వహిస్తారు, రాత్రికి అక్కడి నివాసంలో బస చేస్తారు.

27.11.2025 షెడ్యూల్

ఉదయం 8 గంటలకు పులివెందుల నుంచి తిరుగుపయనమవుతారు.

## రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలు ముగింపు



**పులివెందుల, సూర్య వాస్తవం:** 69వ రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ అండర్ 14 పోటీలు ముగిసినవి పోటీలలో బాలుర విభాగంలో ప్రథమ స్థానం వైఎస్ఆర్ కడప జిల్లా జట్టు, ద్వితీయ స్థానం ఈస్ట్ గోదావరి జిల్లా జట్టు, తృతీయ స్థానం ప్రకాశం జిల్లా జట్టు సాధించాయి. బాలికల విభాగంలో ప్రథమ స్థానం వైఎస్ఆర్ కడప జిల్లా జట్టు,ద్వితీయ స్థానం ఈస్ట్ గోదావరి జిల్లా జట్టు, తృతీయ స్థానం విజయనగరం జిల్లా జట్టు సాధించాయి. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి పులివెందుల ఎంఈఓ చంద్రశేఖర్ , ముఖ్యఅతిథిగా డి ఎస్ డి ఓ గౌస్ బాషా , పులివెందుల ఎంఈఓ 2 రామానాయుడు , వేముల ఎంఈఓ రామచంద్ర రెడ్డి , టోర్నమెంట్ అబ్జర్వర్ రామకృష్ణ , రిటైర్డ్ సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయుడు విజయ ప్రసాద్ రెడ్డి , రిటైర్డ్ సీనియర్ ఉపాధ్యాయుడు మరియు మానవతా చైర్మన్ కొండారెడ్డి , కడప జిల్లా కార్యదర్శి విక్టర్ పాల్గొన్నారు. గవర్నమెంట్ కు ఆర్థిక సహాయంఅందించినటువంటి యంగ్ మెన్స్ లిటరరీ అండ్ కల్చరల్ క్లబ్, సరస్వతి విలాస మందిరం క్లబ్ వారికి స్కూల్ గేమ్స్ సెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. చివరగా అబ్జర్వర్ జాతీయ స్థాయి పోటీలలో పాల్గొను బాల,బాలికల చెట్లను ప్రకటించారు.

# వీఆర్ఏలకు వీఆర్వోగా ప్రమోషన్లు ఇవ్వాలి

## - సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నారాయణస్వామి




**పత్తికొండ టౌన్ - సూర్య వాస్తవం, నవంబర్ 24:** వీఆర్ఏల సమస్యలపై సోమవారం ఆర్డీవో కార్యాలయం నందు ఆర్డీవో డాక్టర్ భరత్ నాయక్ కు డివిజన్ పరిధిలోని సిఐటియు ఆధ్వర్యంలో ఉన్న వీఆర్ఏలు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నారాయణస్వామి ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నారాయణస్వామి మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రెవిన్యూ వ్యవస్థలో సుమారు 19,359 వేల మంది గ్రామ రెవెన్యూ సహాయకులుగా పనిచేస్తున్నారని సుదీర్ఘకాలం నుండి చాలా తక్కువ వేతనాలతో పనిచేస్తున్న వీఆర్ఏలకు వీఆర్వోలుగా ప్రమోషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2018లో నాడు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు 6,500 నుండి 10,500 కు వేతనం పెంచారు అని డీఏ 300 రూపాయలు ఇచ్చారని గత ప్రభుత్వం డిఏ ని కూడా ఉపసంహరించి రికవరీ చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం వచ్చాక అయినా జీతాలు పెరుగుతాయని ప్రమోషన్లు అమలు చేస్తారని వీఆర్ఏలు ఆశతో ఎదురు చూశారని కానీ గత 16 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం వీఆర్ఏల సమస్యలు ఏ ఒక్కటి పరిష్కరించలేదని అంతేకాకుండా నిబంధనలకు వ్యతిరేకంగా డ్యూటీలు వేస్తూ వారిపై పనిభారం మోపుతున్నారని ఆయన అన్నారు. గ్రామ సేవకులుగా గత ఎనిమిది సంవత్సరాల నుండి జీతాలు పెరగలేదు పోగా జీతం బెత్తడు ధరలు మోపెడు అన్న చందంగా నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటుతున్న చాలీచాలని జీతాలతో వీఆర్ఏలు కాలం నెట్టుకొస్తున్నారని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. వెంటనే గ్రామ రెవెన్యూ సహాయకులకు తక్షణమే స్కేలు జీతాలు పెంచాలి అని అర్హత ఉన్న వీఆర్ఏలకు వీఆర్వోలుగా రికార్డ్ అసిస్టెంట్ లాగా ప్రమోషన్లు ఇవ్వాలని ఏళ్ల తరబడి నామినేల్గా పనిచేస్తున్న వారిని వీఆర్ఏలుగా నియమించాలని అటెండర్ మరియు నైట్ వాచ్మెన్ ప్రమోషన్ కోటాలను 20% నుండి 70% కు పెంచాలని అక్రమ నైట్ డ్యూటీలను అటెండర్ డ్యూటీ లను రద్దు చేయాలని సర్వీస్ పేరుతో వీఆర్ఏ లను ఇతర గ్రామాలలో విధించిన అక్రమ డ్యూటీలను తొలగించాలని డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డీవో ద్వారా ప్రభుత్వానికి తెలియపరచామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పత్తికొండ మండలం కార్యదర్శి ఎం రవిచంద్ర, వీఆర్ఏల సంఘం నాయకులు చెన్నప్ప, తిమ్మ, చంద్రయ్య, హెచ్. భీమ లింగ హరీష్ కుమార్, సూరి, అంజి, అశోక్, దిన్ను, షరీఫ్ లింగన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్కంఠ భరితంగా కళాశాలల క్రీడలు



**పులివెందుల, సూర్య వాస్తవం, నవంబర్ 24:**

పులివెందుల ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాలలో "అంతర కళాశాలల క్రీడలు, ఆటలు, సాంస్కృతిక మరియు సాహిత్య పోటీలు" ప్రారంభోత్సవ కార్యక్రమ లితొలి రోజు ఉత్కంఠ భరితంగా సాగిన క్రీడలు మరియు ఆటల పోటీలు ఘనంగా నిర్వహించారు. పులివెందుల ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాలలో ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన మొదటి దశ "అంతర కళాశాలల క్రీడలు, ఆటలు, సాంస్కృతిక మరియు సాహిత్య పోటీలు" నవంబరు 24 నుండి 26 వరకు మూడు రోజులపాటు జరిగే ఈ పోటీల కార్యక్రమం 24 సోమవారం ఘనంగా ప్రారంభమయ్యింది. ఈ పోటీలలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 19 కళాశాలల విద్యార్థి జట్లు పాల్గొన్నారు. బాస్కెట్ బాల్, వాలీ బాల్, బాల్ బ్యాడ్మింటన్, షటిల్ బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, చెస్, క్యారమ్స్ వంటి క్రీడలు కళాశాల క్రీడా మైదానాలలో నిర్వహిస్తున్నారు. తొలిరోజు వివిధ కళాశాలల విద్యార్థి జట్లు మధ్య జరిగిన ఈ క్రీడలు మరియు ఆటలు పోటీలు ఉత్కంఠ భరితంగా సాగాయి. ఈ పోటీల నిర్వహణను అధ్యక్షులు డాక్టర్ జి. రామచంద్ర రావు, విద్యార్థి వ్యవహారాల డీన్, ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పర్యవేక్షణలో నిర్వహిస్తున్నారు. ముఖ్య అతిథిగా ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ ఆర్. శారదా జయలక్ష్మి దేవి, అతిథి అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ డీన్ డాక్టర్ ఏ. మణి విచ్చేశారు. ప్రత్యేక అతిథిగా కడప జిల్లా స్పోర్ట్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ షేక్ గౌస్ భాషా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ ఆర్. శారదా జయలక్ష్మి దేవి మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో శారీరక-మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాక నాయకత్వ గుణాలు పెంపొందిస్తాయని, విశ్వవిద్యాలయ అభివృద్ధిలో క్రీడాకారుల పాత్ర కూడా ఉందని తెలిపారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి షేక్ గౌస్ భాషా మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధి కోసం అవసరమైన క్రీడా సదుపాయాలను అందించడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు.

సభాధ్యక్షులు విద్యార్థి వ్యవహారాల డీన్ జి. రామచంద్ర రావు మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని, సమర్థవంతంగా ఆడాలని అన్నారు. ఈ పోటీల సమన్వయాన్ని కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ, స్టూడెంట్ యాక్టివిటీ అధికారి డాక్టర్ కీర్తి రెడ్డి, యూనివర్సిటీ క్రీడా పరిశీలకుడు డాక్టర్ రవికాంత్ రెడ్డి, కళాశాల పీడి డాక్టర్ రాజశేఖర్ నిర్వహిస్తున్నారు. అదనంగా అధ్యాపకులు మరియు ఇతర సిబ్బంది నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ కార్యక్రమానికి 19 కళాశాలలకు చెందిన స్టూడెంట్ యాక్టివిటీ అధికారులు, ఫిజికల్ డైరెక్టర్లు, సహాయక సిబ్బంది హాజరయ్యారు.



Truth of News RNI NO : APTEL/25/A0239
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in



## ఎదురు గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ



**వేంపల్లి - సూర్య వాస్తవం నవంబర్ 24 :** వేంపల్లి మండలం పాములూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ ఎదురు గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మరియు ధ్వజస్తంభ విమాన కలశం మరియు పోతురాజు ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న వేంపల్లి జెడ్పిటిసి శ్రీ మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు సోమేశ్వర్ రెడ్డి, ఆర్ ఎల్ వి ప్రసాద్ రెడ్డి, మధు ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, నారాయణస్వామి రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, ప్రత్యూష రెడ్డి, మరియు మస్తాన్ రెడ్డి.. తదితరులు పాల్గొన్నారు.

## మఠం శివాలయంలో ఇరుముడి పూజ



**వేంపల్లి, సూర్య వాస్తవం నవంబర్ 24:** వేంపల్లి పట్టణంలోని మార్కెట్, రోడ్డు , మఠం శివాలయంలో రామ్ లక్ష్మణ్ ఇరుముడి పూజ సేవ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ కడప జిల్లా మాజీ కార్యదర్శి బాలం సుబ్బరాయుడు, అనంతరం మఠం శివాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తాను కూడా శివయ్య మాలను ధరించానని ఈ నెల చివరి నాటికి 41 రోజు పూర్తి అవుతుందని తెలిపారు. అనంతరం మాట్లాడుతూ.. శివయ్య మాల ధరించిన వారు 41 రోజులు ఎంతో పవిత్రంగా భక్తిశ్రద్ధలతో స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించి స్వామి వారిని ఆరాధిస్తారని భక్తి , మరియు శ్రద్ధ అనే రెండు భాగాలలో వస్తువులను ఉంచుతారని భక్తి భాగంలో ముద్ర కొబ్బరికాయ సంబంధించిన వాటిని ఉంచుతారని మరియు శ్రద్ధ భాగంలో యాత్రకు అవసరమైన ద్రవ్యాలు ఉంచుతారని ఈ రెండింటిని ఓంకారంతో కూడిన త్రాటితో కట్టి గురుస్వామి బియ్యం వేసిన తర్వాత ఇరుముడిని తలపై ఉంచుతారని ఇరుముడిని తలపై ఉంచుకోవడం వల్ల స్వామివారి దైవాంఛితన పెరుగుతుందని కరుణ, కటాక్షాలు ఉంటాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## పదవీ విరమణ కార్యక్రమం

**వేంపల్లి, సూర్య వాస్తవం, నవంబర్ 24:** వేంపల్లి మండలంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశా లో పనిచేసిన ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి పల్లె శివమునెమ్మ పదవీ విరమణ సన్మాన మహెూత్సవ కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. కావున మీడియా మిత్రులు మరియు విద్యార్థులు వారి తల్లిదండ్రులు కార్యక్రమానికి తప్పక హాజరు కావాలని సాదర స్వాగతం తెలియజేస్తున్న బోధన మరియు బోధ నేతర సిబ్బంది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేంపల్లి

## ఘనంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి



**వేంపల్లి - సూర్య వాస్తవం, నవంబర్ 24:** సిపాయిల తిరుగుబాటుకు 10 ఏళ్ల ముందే ఆంగ్లేయుల ,ఈస్ట్ ఇండియా కంపెనీ దుష్టపాలనపై తిరుగుబాటు చేసి వీరమరణం పొందిన భారత తొలి స్వాతంత్ర సమరయోధుడు స్వర్గీయ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అని రాజ్యసభ మాజీ సభ్యులు ,కాంగ్రెస్ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి కొనియాడారు. సోమవారం వేంపల్లి లో స్వర్గీయ నరసింహారెడ్డి 219వ జయంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సుబ్రమణ్యం ,వేంపల్లి మండల శాఖ అధ్యక్షులు బీగాల రామకృష్ణ ,అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న , తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, బండారు వెంకటేశు ,బ్యాంకు శ్రీనివాసులు ,బద్రీనాథ్, రాఘవయ్య, రవి , ఐచర్ రమణ ,వినయ్ ,దేవత నాగరాజు, అంజలి తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ భూతం

**- ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ మైదానంలో ఎటుచూసినా చెత్త**
**- పేరుకుపోయిన చెత్తను కాలుస్తున్న వైనం**

**అనంతపురం క్రైం- సూర్య వాస్తవం, నవంబర్ 24:** ప్లాస్టిక్ నివారణ అంటు సందేశాలు ఇచ్చేవారు ఎంతోమంది... కానీ వాటిని ఆచరణలో పెట్టేవారు లేరు... అందులోనూ ప్లాస్టిక్ పై విద్యార్థుల్లో అవగాహన కల్పించాల్సిన చోటే... అప్పుడప్పుడు ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ఊదరగొడుతూ ఉపన్యాసాలు ఇస్తారు కానీ ఆచరణ మాత్రం కనబడటం లేదంటున్నారు ప్రకృతి ప్రియులు, ప్రకృతి సంరక్షణ కోసం అలుపెరుగని పోరాటం సాగిస్తున్నరు కొందరు సామాజిక వేత్తలు డిస్కవర్ అనంతపురం అనిల్ లాంటి వారు. ప్రకృతి మనకు దేవుడిచ్చిన వరం. సమస్త జీవకోటికీ అదే ప్రాణాధారం. అలాంటి ప్రకృతిని ప్లాస్టిక్ భూతం మింగేస్తోంది, వికృతంగా మారుస్తోంది..... అసలు వివరాల్లోకి వెళితే.....అనంతపురంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల మైదానంలో ఎక్కడ చూసినా చెత్తనే దర్శనమిస్తోంది. ఆదివారం కళాశాలలోని చెత్తను అక్కడే నిప్పు పెట్టీ తగలబెడుతూ ఉన్న దృశ్యం కనపడింది. మునిసిపాలిటీ వారు 3 కి నెలలకు ఒకసారి మాత్రమే వచ్చి చెత్తను తరలిస్తారని తెలుస్తోంది. దీంతో పేరుకు పోయిన చెత్తను ఎక్కడికక్కడే నిప్పంటించి కళాశాల వాతావరణాన్ని కలుషితం చేస్తున్నారని విమర్శలున వినిపిస్తున్నాయి. ఇలా ఒక్కసారి ప్లాస్టిక్ చెత్తను కాల్చడం వల్ల 10 లక్షల సిగరెట్లు ఒకేసారి పొగను మనం పీల్చినట్టే దీనివల్ల క్యాన్సర్ ముప్పు ఉందని వైద్య నిపుణులు చెబుతున్నారు.





**ప్లాస్టిక్ నిప్పు పెట్టడం పెను ప్రమాదం**

ప్లాస్టిక్ వ్యర్థాలకు నిప్పు పెట్టడం వల్ల తీవ్రమైన ఆరోగ్య, పర్యావరణ సమస్యలు ఏర్పడతాయి. ఈ పొగ విషపూరితమై ఉంటుంది ఇది గాలి కాలుష్యానికి దారితీస్తుంది, ఊపిరాడకపోవడం, వాంతులు, తలనొప్పి వంటి అనారోగ్య సమస్యలను కలిగిస్తుంది పిల్లలు, విద్యార్థులకు ఎక్కువ హానికరం. ఈజ వ్యర్థాలు భూమి, నీరు, గాలిని కలుషితం చేస్తాయి... ప్లాస్టిక్ సులభంగా కుళ్ళిపోదు.ప్లాస్టిక్ మరియు శుద్ధి చేసిన కలపను కాల్చడం వల్ల భారీ లోహాలు మరియుజ డయాక్సిన్ వంటి విష రసాయనాలు కూడా విడుదలవుతాయి . ప్లాస్టిక్‌ను కాల్చేటప్పుడు విడుదలయ్యే ఇతర రసాయనాలు బెంజో(ఎ)పైరీన్ మరియు పాలియరోమాటిక్ హైడ్రోకార్బన్లు ఉన్నాయి, ఇవి రెండూ క్యాన్సర్‌కు కారణమవుతాయి. ఇంత జరుగుతున్న కాలేజీ అధికారులు పట్టిపట్టనట్టు ఉంటున్నారు.

# జిల్లా పోలీస్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 99 ఫిర్యాదుల వినతులు

**- సత్వర పరిష్కారానికి జిల్లా ఎస్పీ పి.జగదీష్**





**అనంతపురం క్రైమ్- సూర్య వాస్తవం, నవంబర్ 24:** అనంతపురం జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నాడు నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పి.జగదీష్ ప్రజల నుండీ మొత్తం 99 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పిటీషనర్లతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను చట్ట పరిధిలో పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.“ప్రతి ఫిర్యాదును నిశితంగా పరిశీలించి వాస్తవాలు నిర్ధారించగానే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. నిర్ధేశిత సమయంలోపు విచారణ పూర్తిచేసి తగిన పరిష్కారం చూపాలి. చేపట్టిన చర్యల వివరాలను జిల్లా పోలీసు కార్యాలయానికి సమర్పించాలి,” అని సూచించారు .ఫిర్యాదుదారులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను శ్రద్ధగా విన్న ఎస్పీ “ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన కర్తవ్యం. ప్రజా సమస్యలను న్యాయపరంగా పరిష్కరించడంలో అనంతపురం జిల్లా పోలీసులు పూర్తి కట్టుబాటుతో పని చేస్తున్నారని తెలిపారు.”ఈ కార్యక్రమంలో అనంతపురం మహిళా విభాగం డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

## జగన్మోహన్ రెడ్డి బతుకంతా అబద్ధాలే

- ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



**కదిరి, సూర్య వాస్తవం, నవంబర్ 24:** వైసీపీ అధినేత వైయస్ జగన్ బతుకంతా అబద్దాలతోనే గడిచిపోతోందని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ధ్వజమెత్తారు. రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా సోమవారం కదిరి మండలం కొండమనాయుని పాలెం గ్రామంలో ఎమ్మెల్యే పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ రైతులను పలకరిస్తూ పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ పథకం గురించి రైతులకు వివరించారు. ఈ సందర్భంగా గొల్లోల్ల చెరువు సింగిల్ విండో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ ఏ మొఖం పెట్టుకొని రైతుల దగ్గరికి వెళ్తున్నారని చెప్పడంపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మొఖం పెట్టుకొని రైతుల దగ్గరికి వెళ్తామన్నారు. ఇచ్చినటువంటి హామీ మేరకు రెండు విడతలలో నిధులు విడుదల చేశామని వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత హంద్రీనీవా కాలువల ద్వారా కృష్ణా జలాలతో చెరువులన్నిటిని నింపామని పేర్కొన్నారు. కుప్పం, పుంగనూరు, పులివెందులకు కదిరి ద్వారా నీళ్లు ఇచ్చామన్నారు. వీటన్నిటిని చూసి వైయస్ జగన్మోహన్ రెడ్డి తలదించుకోవాలన్నారు. రాయలసీమ ప్రాంత రైతాంగానికి నీళ్లు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదే గుర్తు చేశారు. ఈ ప్రాంతంలో దుర్భరమైన పరిస్థితులు ఒకప్పుడు నెలకొన్నాయి.. రైతులకు వర్షాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని.. కానీ ఈ రోజు ఆ పరిస్థితులు లేవన్నారు. కృష్ణా జలాలతో రాయలసీమ ప్రాంతానికి నీళ్లు ఇచ్చిన మనసున్న గొప్ప నేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ ఏ మొఖం పెట్టుకోని రైతుల దగ్గరికి వెళు న్నారని చెప్పడంపై శ్రీ సత్య సాయి జిల్లా కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కదిరి రూరల్ మండలం కొండమనాయునిపాలెంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ఇంటింటికి తిరుగుతూ రైతులను పలకరిస్తూ పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ పథకం గురించి రైతులకు వివరించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వ్యవహరిస్తున్న తీరుపట్ల ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తీవ్రస్థాయిలో విరుచుకబడ్డారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మొఖం పెట్టుకొని రైతుల దగ్గరికి వెళ్తున్నము రైతులు కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇచ్చినటువంటి హామీ మేరకు రెండు విడతల్లో నిధులు విడుదల చేశామన్నారు. జగన్మోహన్ రెడ్డి బతుకు అంతా అబద్దాలనే తీవ్ర స్థాయిలో విమర్శించారు. రైతాంగం ఆలోచన చేసుకోవాలి కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత హంద్రీనీవా కాలువల ద్వారా కృష్ణా జలాలతో చెరువుల అన్నిటికి నీళ్లు అందించామన్నారు. కుప్పం, పుంగనూరు, పులివెందులకు కదిరి ద్వారా నీళ్లు ఇచ్చామని వైయస్ జగన్మోహన్ రెడ్డి తల దించుకోవాలన్నారు. రాయలసీమ ప్రాంత రైతాంగానికి నీళ్లు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. ఈ ప్రాంతంలో దుర్భరమైన పరిస్థితులు ఒకప్పుడు నెలకొన్నాయని రైతులు వర్షాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. కానీ ఈ రోజు ఆ పరిస్థితులు లేవన్నారు. కృష్ణా జలాలతో రాయలసీమ ప్రాంతానికి నీళ్లు ఇచ్చిన మనసున్న గొప్ప నేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ చెన్నకేశవులు సింగల్ విండో ప్రెసిడెంట్ నాగూర్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో పోలప్ప, వివిధ శాఖల అధికారులు నాయకులు పాల్గొన్నారు.



## రైతన్న నీకోసం కార్యక్రమం

**వేంపల్లి సూర్య వాస్తవం నవంబర్ 24:** వేంపల్లి మండలంలోని తూపల్లె అల్రెడ్డిపల్లి పల్లి గ్రామాలలో రైతన్న నీకోసం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ పసుపులేటి శివశంకర్ టిడిపి నాయకుడు ఏమి రెడ్డి బాలకృష్ణ రెడ్డి అలాగే పంచాయతీ కార్యదర్శి, ఏఈ,అగ్రికల్చర్ సిబ్బంది పాల్గొన్నారు రైతన్న నీకోసం కార్యక్రమం సందర్భంగా టిడిపి నాయకులు రైతులను ఉద్దేశించి రైతు క్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని తెలిపారు అలాగే రైతులకు ప్రజలకు కరపత్రాలను పంచి టిడిపి నాయకుడు బాలకృష్ణారెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా కుటుంబ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నదాత సుఖీభవ కింద రెండో విడత నిధులు ఖాతాలో జమ చేయబడిన అని కూడా రైతులు క్షేమం అభివృద్ధి ఎల్లవేళలా పూజ చేస్తుందని పేర్కొన్నారు.



# ఘనంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జయంతి వేడుకలు

**పులివెందుల, సూర్య వాస్తవం:** ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జయంతి సందర్భంగా సోమవారం పట్టణంలోని గరండాల్ బ్రిడ్జి వద్ద ఏర్పాటుచేసిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహాన్ని ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి, మున్సిపల్ వైకాపా ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, తొండూరు మండల వైకాపా ఇన్చార్జ్ వైయస్ మదన్ మోహన్ రెడ్డి లు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహాన్ని వారు ఆవిష్కరించారు. అనంతరం పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఆంగ్లపై తొలి తిరుగుబాటు జండా ఎగరవేసిన గొప్ప మహోన్నతుడన్నారు. బ్రిటిష్ వ్యతిరేక పోరాటానికి నాంది పలికారన్నారు. స్వతంత్ర సమరయోధుడు మన తెలుగు వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అని ఆయనఅన్నారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి తక్కువ కాలమే పోరాటం చేసిన ఎంతో మంది స్ఫూర్తిగా తీసుకొని స్వాతంత్ర ఉద్యమంలో పోరాటం చేశారని ఆయన అన్నారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఆ రోజుల్లో ఎవరూ సాహసించలేని చూపించలేని ధైర్యాన్ని ప్రదర్శించి భారతీయ స్వాతంత్ర పోరాటంలో ఒక మూర్తి భావించిన సమరయోధుడిగా స్థిరచ్ఛాయిగా నిలిచారని ఆయన అన్నారు. అనంతరం ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 12వ తరం వారసులు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ నేను పులివెందులకు వచ్చి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎవరైనా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహాలు ఏర్పాటు చేస్తే నా వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి శక్తివంతమైన బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదురించి పోరాడిన సమర శంఖం పూరించి తెలుగువారి పౌరుషాన్ని రుచి చూపించిన రేనాటి సూర్యుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అని ఆయన అన్నారు. అలాంటి రేనాటి వంశంలో పుట్టడం ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలోఆర్ సి డి ఎస్ అధ్యక్షులు సురేంద్రరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కంచర్ల సర్వోత్తమ్ రెడ్డి, చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు గంగాధర్ రెడ్డి, కౌన్సిలర్ కోడి రమణ, పట్టణ ఉపాధ్యక్షుడు కౌన్సిలర్ పార్నపల్లెకిషోర్ ,వేల్పుల రామలింగారెడ్డి, సాంబశివరెడ్డి, భయపరెడ్డి, మాజీ చైర్మన్, రసూల్, దేరంగులచంద్రమౌళి, కులాయప్ప, సంపత్, హనుమంతు నాయుడు, శ్రీరాములు, తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు, రెడ్డి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అంకితం చేయాలి





**పులివెందుల, సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి పులివెందుల నియోజకవర్గం లో ఉన్న దాదాపు 299 గ్రామాలకు చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి త్రాగునీరు అందించాలనే సంకల్పం తో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న జలజీవన్ మిషన్ క్రింద ప్రత్యేక దృష్టి సారించి పులివెందుల వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు కు 2021 వ సంవత్సరం జూన్ మాసం లో అంకురార్పణ చేయడం జరిగింది, ఈ బృహత్తర పథకాన్ని త్వరితగతిన పూర్తి చేయడానికి దాదాపు 480 కోట్లతో మెగా ఇంజనీరింగ్ సంస్థకు పనులు అప్పగించడం జరిగింది. కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే కాంట్రాక్టర్ కు రావలసిన బకాయిలు చెల్లించకుండా మిగిలిన పనులు పూర్తి చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం ,ఈ చంద్రబాబు ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక్క శాతం పనులు కూడా చేయకుండా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా పరిస్థితి తయారైంది, కేవలం 8 కోట్లు ఖర్చు పెడితే మిగిలిన పెండింగ్ పనులన్నీ పూర్తి అవ్వడం జరుగుతుంది, తదుపరి పూర్తి స్థాయిలో పులివెందుల మునివిపాలిటీ పరిధిలో ప్రతి ఇంటికి త్రాగునీరు అందుతుంది. దాదాపు 299 గ్రామాలకు నిరంతర త్రాగునీరు అందించే బృహత్తర వాటర్ గ్రిడ్ ప్రాజెక్ట్ ను మరియు పులివెందుల అర్బన్ ప్రాంతానికి నీరు అందించే ప్రాజెక్టు ను చంద్రబాబు ప్రభుత్వం కక్ష పూరితంగా వ్యవహరించకుండా నిర్లక్షం విడనాడి సంపూర్తిగా పూర్తి చేసి ప్రజలకు అంకితం చేయాలని వైయస్ మనోహర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప పులివెందుల పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ కౌన్సిలర్లు ఖాదర్ రాజశేఖర్, వైసిపి శ్రేణుల ఆధ్వర్యంలో ఆర్డీవో చిన్నయ్యకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పత్రికాముకంగా వైసీపీ శ్రేణులు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రత్యేక చొరవ తో ప్రారంభం నుంచే పనులు ఊపందుకోవడం , ఈ పథకానికి కావలసిన ముఖ్యమైన భూసేకరణ, లింగాల మండలం పార్నపల్లి వద్ద నీటి శుద్ధి కేంద్రాల ఏర్పాటు,ఈ పథకానికి కావలసిన నిరంతర విద్యుత్ సరఫరా కోసం కావలసిన విద్యుత్ ఉపకేంద్రం పనులు మరియు దాదాపు 25 కిలో మీటర్ల మేర విద్యుత్ లైన్ పనులు మొదటి దశలో శరవేగంగా పూర్తి చేయడం జరిగింది, రెండవ దశ లో నియోజవర్గ వ్యాప్తంగా ఈ బృహత్తర పథకానికి అవసరమయ్యే 188 ఓవర్ హెడ్ ట్యాంకర్ లకు గాను 182 వాటిని , 14 వాటర్ సంప్ లకు గాను 08 వాటిని ,06 ఓవర్ హెడ్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లకు గాను 06 వాటిని 10 గ్రౌండ్ లెవెల్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లకు గాను 06 వాటిని అలాగే 07 గ్రౌండ్ లెవెల్ స్టోరేజ్ ట్యాంకర్ లకు గాను 04 వాటిని మొత్తంగా 225 వాటికి 204 నిర్మాణ పనులను అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించి త్వరితగతిన పూర్తి స్థాయిలో నిర్మించడం తో పాటు మిగిలిన పెండింగ్ పనులు 90 శాతం పూర్తి కాబడి వివిధ దశల్లో ఉన్నాయి.

చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి ప్రతి గ్రామానికి త్రాగు నీరు నిరంతరంగా అందించడానికి దాదాపు 1175 కిలోమీటర్ ల మేర వివిధ రకాల పైప్ లైన్ లు వేయాల్సిన పరిస్థితి నెలకొంది, ఈ నేపథ్యంలో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారం లో ఉండగా దాదాపు 1089 కిలో మీటర్ల మేర కావాల్సిన డి ఐ జి ఐ ఎమ్ ఎస్ హెచ్ డి పి ఈ పైపులను సరఫరా చేయడం తో పాటు,దాదాపు 50 శాతం పైప్ లైన్ లను పూర్తి చేయడం జరిగింది.

దురదృష్టవశాత్తు 2024 జూన్ లో కూటమి ప్రభుత్వం అధికారలోకి రావడం తో అప్పటి వరకు శరవేగంగా సాగిన పనులు నత్తనడక గా సాగుతున్నాయి. జగన్గారి హయాం లో దాదాపు 90 శాతం మేజర్ పనులు జగన్ మోహన్ రెడ్డి హయాం లో దాదాపు 300 కోట్ల పనులు కాంట్రాక్టర్ పూర్తి చేయడం జరిగింది 2024 జూన్ మాసం ముందు అంటే జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు కాంట్రాక్టర్ కు 2024 ఫిబ్రవరి లో కోట్లు బిల్లు విడుదల చేస్తే దాదాపు సంవత్సరం వరకు అంటే 2025 ఫిబ్రవరి వరకు బిల్లులు చెల్లించకుండా చంద్రబాబు ప్రభుత్వం కాలయాపన చేయడం జరిగింది.

నిరంతర త్రాగునీటి ప్రాజెక్ట్ కు కావలసిన ముఖ్యమైన పనులన్నీ కూడా జగన్ ప్రభుత్వం లో పూర్తి చేయడం జరిగింది, హెడ్ వర్క్స్,పంపింగ్ రిజర్వాయర్ లు ,నీటి శుద్ధి రిజర్వాయర్ లు, స్టోరేజ్ రిజర్వాయర్ లు విద్యుత్ లైన్లు,పైపుల సరఫరా వంటి ముఖ్యమైన పనులను 90 శాతం జగన్ మోహన్ రెడ్డి పూర్తి చేస్తే కేవలం పెండింగ్ పైప్ లైన్లు మరియు ట్యాంకర్ కు సంబంధించిన పెండింగ్ పనులు కూడా పూర్తి చేయలేక కాలయాపన చేస్తున్నారు, జగన్ ప్రభుత్వం లో శరవేగంగా నిర్మాణాలు చేపట్టి దాదాపు 85 శాతం పూర్తి అయిన తర్వాత కేవలం పైప్ లైన్ లకు ట్యాంకర్ లకు కనెక్షన్ ఇవ్వడం మరియు టెస్టింగ్ వంటి పనులు చేపడితే పూర్తి అయ్యే ప్రాజెక్ట్ ను పులివెందుల ప్రాంతం పై కక్షతో నిర్లక్ష్యంగా వ్యవహరించడం తరువాత కేంద్ర ప్రభుత్వ ఆధీనం లో ఉన్న ప్రాజెక్ట్ కావడం తో కేంద్రం మొట్టికాయలు వేయడం తో తిరిగి మిగిలిన పైప్ లైన్ కనెక్షన్ లను మాత్రమే పూర్తి చేసి పులివెందుల నియోజకవర్గానికి త్రాగునీరు అందించినట్లు చంద్రబాబు కు పేరు వచ్చేలా కూటమి నేతలు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు కు అనుసంధానంగా నిర్మిస్తున్న పులివెందుల మునిసిపాలిటీ కి త్రాగునీరు అందించే పథకానికి చంద్రబాబు తూట్లు పులివెందుల వాటర్ గ్రిడ్ పథకం లో భాగంగా పులివెందుల మునిసిపాలిటీ ప్రాంతానికి త్రాగు నీరు అందించేందుకు దాదాపు 60 కోట్లతో పులివెందుల మునిసిపాలిటీ చుట్టూ 5 భారీ స్థాయి ఓవర్ హెడ్, ఓవర్ గ్రౌండ్ స్టోరేజ్ ట్యాంకర్ లు నిర్మించి వాటర్ గ్రిడ్ పథకం క్రింద పైప్ లైన్ ద్వారా స్థానిక పాత జూనియర్ కళాశాల మైదానంలో ఉన్న నీటి శుద్ధి కేంద్రానికి అక్కడ నుంచి గ్రావిటీ ద్వారా చుట్టూ ఉన్న 5 స్టోరేజ్ ట్యాంకర్ లకు తద్వారా పైప్ లైన్ ద్వారా ఇంటింటికి త్రాగు నీరు నిరంతరం అందించేలా జగన్ మోహన్ రెడ్డి శ్రీకారం చుడితే ఈ అర్బన్ ప్రాజెక్ట్ కూడా దాదాపు 85 శాతం పనులు అనగా పైప్ లైన్ పనులు పూర్తి స్థాయిలో మరియు దాదాపు 3 స్టోరేజ్ ట్యాంకర్ లను సంపూర్తిగా నిర్మించడం, మిగిలిన 2 ట్యాంకర్ లు 75 శాతం పనులు పూర్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్, నూరు బాషా సంఘ అధ్యక్షుడు ఓ రసూల్ కోఆప్షన్ చంద్రమౌళి కౌన్సిలర్ కోడి రమణ, పురుషోత్తం డేనియల్, మల్లీ, మహిళా కౌన్సిలర్లు లక్ష్మీ ప్రసన్న లక్ష్మీ భార్గవి కాంతమ్మ వైసిపి నాయకులు పద్మనాభ రెడ్డి వీరారెడ్డి చంద్రమౌళి కనక, రవి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల వద్దకు రైతన్నా.. మీకోసం





**పులివెందుల, సూర్య వాస్తవం నవంబర్ 24:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా పులివెందుల మండలంలోని నల్లపురెడ్డి పల్లె గ్రామ సచివాలయ పరిధిలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పులివెందుల వ్యవసాయ శాఖ సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తూ రైతాంగాని లాభాల బాట నడిపించి దిశగా వ్యవసాయం ఉద్యాన పశుసంవర్ధక మత్స్య రంగాలకు అధిక ప్రాధాన్యతనిస్తూ రాష్ట్ర జీవిఎస్డిపిలో 35 శాతం వరకు వాటా అందిస్తూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపించే దిశగా స్వర్ణాంధ్ర 2047 కి అనుగుణంగా మన రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపించి 2047 నాటికి 308కోట్లు ఆర్థిక వ్యవస్థగా మార్చాలని ప్రజల తలసరి ఆదాయం 55 లక్షలు గా చేయాలని ప్రభుత్వా లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగా మన రాష్ట్రం వ్యవసాయం అనుబంధ రంగాల్లో సగటున సంవత్సరానికి 10 శాతం వృద్ధిరేటు సాధించాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించింది ఇందులో భాగంగా పులివెందుల డివిజన్లోని ఐదు మండలాలలో నేటి నుంచి శనివారం వరకు ప్రతి రైతు కుటుంబాన్ని వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు సచివాల సిబ్బంది డోర్ టు డోర్ క్యాంప్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి మేలు చేకూర్చే వివిధ రకాల పథకాలు కార్యక్రమాల గురించి క్లుప్తంగా వివరించడం జరుగుతుంది. అదేవిధంగా రైతాంగానికి ఉన్న సమస్యలను తెలుసుకొని అందుకు అందుకు అనుగుణంగా పూర్తిస్థాయి కార్యచరణ ప్రణాళికను సిద్ధం చేసుకుని రానున్న కాలంలో రైతాంగానికి పెద్ద ఎత్తున మేలు చేకూర్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని పథకాలను రైతాంగానికి అందే విధంగా వ్యవసాయ శాఖ చర్యలు తీసుకుంటుందని అదేవిధంగా రానున్న ఐదు సంవత్సరాలలో రైతును రాజును చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఐదు విధానాలతో కార్యచరణను అమలు చేస్తున్నాయి ముఖ్యంగా నీటి భద్రత డిమాండ్ ఆధారిత పంటలు అగ్రిటెక్ మరియు ప్రభుత్వం నుంచి సరైన మద్దతు ధర మరియు పోటు ప్రాసెసింగ్ కు అధిక ప్రాధాన్యత ఇచ్చే వివిధ రకాల పంచ సూత్రాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుపరిచే దిశగా వ్యవసాయ విప్లవాత్మక మార్పులకు చర్యలు చేపట్టనుంది అని వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి మాట్లాడుతూ రైతులకు ముఖ్యంగా అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ ద్వారా సంవత్సరానికి 20వేల రూపాయలు ఆర్థికంగా లబ్ధి చేకూరుతుందని లబ్ధి చేరని రైతులు కలిగి ఉండి లబ్ధి చేకూరని ఎడల మా దృష్టికి తీసుకురావాలని రైతును ఉద్దేశించి తెలిపారు అదేవిధంగా ఈ కార్యక్రమంలో పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ అమర్నాథ్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వివిధ రకాల పంటలకు మద్దతు ధర ప్రకటించిందని దీని ద్వారా రైతులు పండించిన ఉత్పత్తులను రైతులకు ఆర్థికంగా భరోసా కల్పించే దిశగా మద్దతు ధరను సద్వినియోగం చేసుకొని రైతాంగం అధిక దిగుబడి సాధించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక రకాల పథకాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా రైతులకు తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది సచివాలయ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఐకార్ ఎస్సీ సబ్ ప్లాన్ ప్రాజెక్టు ప్రారంభం





**పులివెందుల, సూర్య వాస్తవం:** పులివెందులలోని ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాలలో "టొమాటో ప్రాసెసింగ్ అంశం పైన ఐకార్ ఎస్సీ సబ్ ప్లాన్ ప్రాజెక్టు" ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ ఆర్. శారద జయలక్ష్మి దేవి చేతులమీదుగా ప్రారంభించారు. ఈ ఎస్సీ సబ్ ప్లాన్ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ ఆర్. శారద జయలక్ష్మి దేవి ,రిజిస్ట్రార్ డాక్టర్ ఎమ్.వి. రమణ, అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ డీన్ డాక్టర్ ఏ మణి విచ్చేశారు. షెడ్యూల్డ్ కమ్యూనిటీ వారికి టమాటో ప్రాసెసింగ్, విలువ ఆధారిత ఉత్పత్తులు అనే అంశం మీద మెళుకువలు, ఉపాధి అవకాశాలు గురించి శిక్షణ ఇవ్వబడుతుందని అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ విశ్వవిద్యాలయ అధికారులకు తెలియజేశారు. ఈ ప్రాజెక్టుకు ప్రధాన పరిశోధకురాలుగా వ్యవహరిస్తున్న ఇంజనీర్ నజ్మా ప్రాజెక్టు యొక్క వివరాలు వచ్చిన విశ్వవిద్యాలయ అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ, ప్రాజెక్టు ప్రధాన పరిశోధకురాలు ఇంజినీర్ నజ్మా, ప్రాజెక్టు సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**వేంపల్లె సూర్య వాస్తవం నవంబర్ 24:** రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఇడుపులపాయ జనసేన పార్టీ నాయకులు పోతిరెడ్డి చలపతి పేర్కొన్నారు. సోమవారం కూటమి నాయకులతో కలిసి అన్నదాత సుఖీభవ పథకం అమలు, ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పోతిరెడ్డి చలపతి మాట్లాడుతూ గత ఎన్నికల్లో మేనిఫెస్టోలో చెప్పిన విధంగా కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అన్నదాత సుఖీభవ కింద రెండో విడత నిధులు రైతుల ఖాతాల్లో జమ చేయబడిందన్నారు. కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమం, అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తోందన్నారు. రైతు పక్షపాతిగా కూటమి ప్రభుత్వం గుర్తింపు సాధించిందని, రైతుల పట్ల చిత్తశుద్ధి కలిగిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది కూటమి ప్రభుత్వమేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాలముని, సూర్యనారాయణ, చంద్రమౌళి, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.



## రైతన్న మీకోసం వారోత్సవాలు



**గాండ్లపెంట, సూర్య వాస్తవం:** మండల కేంద్రంలో రైతన్న మీకోసం వారోత్సవాలు భాగంగా ఈరోజు వేపరాల గాండ్లపెంటలో ఇంటి ఇంటింటికీ ప్రచారం కార్యక్రమం లో ఏంపిపి సోమశేఖర్ రెడ్డి, తహసిల్దార్ బాబురావు, ఎంపీడీవో రామకృష్ణ, మండల వ్యవసాయ అధికారి షాదాబ్, వెటర్నరీ డాక్టర్ చెన్నకేశవులు నాయక్, వీఆర్వో రమణ, చంద్ర ,అమీనుల్లా, మాజీ సింగల్ విండో అధ్యక్షుడు వెంకటరమణారెడ్డి ,అక్రమ్, బిజెపి నాయకులు వెంకటేష్ నాయక్ ,కూటమి నాయకులు, విహెచ్ఏ లు, వెటర్నరీ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్, వి ఆర్వో లు రైతులు పాల్గొనడం జరిగింది.కార్యక్రమంలో భాగంగా హెచ్ సి ఎం లేఖను అందించడం, ఏ పి ఎ ఐ ఎం ఎస్ రైతు యాప్‌ను ఇన్‌స్టాల్ చేయడం జరిగింది. కార్యక్రమంలో 07 సచివాలయాల పరిధిలో 07 రైతు సేవా కేంద్రాలు ప్రారంభంఅయ్యాయి. ఈ కార్యక్రమంలో కూటమి సభ్యులు, రైతులు వ్యవసాయ అనుబంధ రంగాల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థికి నాణ్యమైన పౌష్టికాహారం



**వేంపల్లి - సూర్య వాస్తవం:** స్థానిక వేంపల్లె లో సోమవారం నాడు తల్లి శెట్టి బాలికల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని పర్యవేక్షించిన జనసేన పులివెందుల నియోజకవర్గ సమన్వయకర్త, డాక్టర్. హరీష్, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం వల్ల, పిల్లలకు మంచి పౌష్టిక ఆహారం లభిస్తుందని, పిల్లల భోజన విషయంలో కూటమి ప్రభుత్వం నాణ్యత లోపం వస్తే సహించేది లేదని, పిల్లల మానసిక మరియు శారీరక ఎదుగుదల కేవలం పౌష్టిక ఆహారం వల్లే లభిస్తుందని, ప్రతి విద్యార్థికి కోడిగుడ్డు ప్రతిరోజూ లభించాలని, వంట చేసే వారు కూడా చేతికి గ్లౌసులు, తలకు మాస్క్ తప్పకుండా ధరించి వంట చేయాలని సూచించారు,ఈ కార్యక్రమం లో జనసేన మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మల్లికార్జున, ఇడుపులపాయ సీనియర్ నాయకులు జయచంద్ర, హెడమాస్టర్ చెరుకూరి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారూ

## రైతన్న నీకోసం కార్యక్రమం



**వేంపల్లి- సూర్య వాస్తవం:** వేంపల్లి మండలంలోని ఏడవ సచివాలయ రైతూ సేవా కేంద్రం నందు రైతన్న నీకోసం ప్రోగ్రామ్ను నిర్వహించడం జరిగింది అందులో భాగంగా వ్యవసాయ సహాయకురాలు బి శివరంజని మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ మరియు పి ఎం కిసాన్ డబ్బులు జమ అయినవ లేదా అని రైతులు అందరినీ కలిసి అడగటం జరిగింది వ్యవసాయ శాఖ మరియు వాటి అనుభంద శాఖల పథకాలు గురించి వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆ ప్రాంత రైతులు సచివాలయం సభ్యులు పాల్గొనటం జరిగింది

## ద్విచక్ర వాహనాలు తనిఖీ



**పులివెందుల సూర్య వాస్తవం:** పులివెందుల పట్టణ పరిధిలోని ప్రధాన రహదారులలో పులివెందుల అర్బన్ ఎస్సై శుభాన్ తన సిబ్బందితో వాహనాలు తనిఖీలు నిర్వహించారు. వాటిలో భాగంగా వాహనదారులను వద్ద వాహనాలకు సంబంధించి రికార్డులను పరిశీలిస్తూ రికార్డులు లేని జరిమానాలు విధించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని మద్యం సేవించి వాహనాలు నడపరాదని, త్రిబుల్ రైడింగ్ చేయరాదని, ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించినప్పుడే ప్రమాదాలను అరికట్టవచ్చునని వాహనదారులకు సూచిస్తూ ముమ్మరంగా తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# వైభవంగా రథోత్సవం

## భక్తిశ్రద్ధలతో రథాన్ని లాగిన భక్తులు

**తిరుమల-సూర్యవాస్తవం :** శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజైన సోమవారం ఉదయం రథోత్సవం కన్నులపండుగగా జరిగింది. ఉదయం 09.15 గంటలకు ధనుర్ లగ్నంలో రథోత్సవం మొదలై ఆలయ నాలుగు మాడ వీధుల్లో సాగింది. భక్తులు పెద్ద సంఖ్యలో రథాన్ని లాగారు. సర్వాలంకార శోభితమైన రథంలో ప్రకాశించే అలమేలు మంగ సకలదేవతా పరివారంతో వైభవోపేతంగా తిరువీధులలో విహరించే వేళలో ఆ తల్లిని సేవించిన భక్తుల కోరికలు సిద్ధిస్తాయని విశ్వాసం.రథోత్సవం ఉత్సవం మాత్రమే కాదు. భక్తుల హృదయక్షేత్రాలలో తాత్త్వికబీజాలు విత్తే ఒక యజ్ఞం. సింగారించిన పాలకడలి గారాలపట్టిని దర్శించిన వారికి జన్మాదిదుఃఖాలు నశించి, మోక్షం లభిస్తుంది. రథోత్సవం అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుండి అమ్మవారికి రథమండపంలో శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పసుపు, చందనం, పాలు, పెరుగు, తేనె, పన్నీరు, వివిధ రకాల ఫలాలతో అభిషేకం చేస్తారు. అనంతరం అమ్మవారికి విశేషంగా అలంకారం చేస్తారు.రథోత్సవంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్‌స్వామి, శ్రీ చిన్న జీయర్‌స్వామి, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, జేఈవో వి. వీర బ్రహ్మం, సివిఎస్వో కే.వి. మురళీకృష్ణ, ఆలయ డెప్యూటీ ఈవో హరింద్రనాథ్, ఆలయ అర్చకులు బాబు స్వామి, శ్రీనివాసా చార్యులు, అర్చకులు, ఇతర అధికారులు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు







Truth of News
RNI NO : APTEL/25/A0239
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్



# రైతన్న సేవలో ఎమ్మెల్యే దంపతులు

## - కూటమి ప్రభుత్వం రైతు ప్రభుత్వం - ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దంపతులు



**నెల్లూరు సూర్య వాస్తవం నవంబర్ 24:** రైతన్న సేవలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రవీణ దంపతులు తరించారు. సోమవారం వింజమూరు మండల పరిధిలోని చంద్ర పడి య గ్రామంలో రైతన్న సేవలో.. మన మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా, మాతమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. అన్నదాత సుఖీభవ అందిన రైతులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం అని రైతన్నలు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామంలో నెలకొని ఉన్న చిన్న చిన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కరించాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రెండు విడతలుగా ప్రతి రైతు ఖాతాలో 14 వేల రూపాయలు జమ చేయడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం రెండు విడతల ద్వారా 4000 అందించగా రాష్ట్ర ప్రభుత్వం పదివేల రూపాయలను అందించిందని తెలిపారు. మరో విడతలో 6000 రూపాయలు రైతులకు అందించడం జరుగుతుందన్నారు. సబ్సిడీ ద్వారా లిఫ్ట్ ఇరిగేషన్, వ్యవసాయ పనిముట్లను అందించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో ఉన్న 12 సొసైటీల ద్వారా రైతులకు 270 రూపాయలకే యూరియా బస్తా అందిస్తున్నారన్నారు. ఎక్కడ యూరియా కొరత లేదని ఇది వైసీపీ నాయకుల సృష్టి అని తెలిపారు. వారి పత్రిక ద్వారా ఫేక్ ప్రచారం చేస్తున్నారన్నారు. నియోజకవర్గంలో ఉన్న 149 చెరువుల్లో తుఫాన్ ప్రభావంతో నీరు చేరిందని, రైతులు పంటలను సాగు చేసుకుంటున్నారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర కల్పిస్తూ వెన్నుదన్నుగా నిలుస్తుంది అని తెలిపారు. అదే గ్రామం నుండి వెళుతున్న ఆర్టీసీ బస్సు లోనికి ఎమ్మెల్యే ప్రవేశించి మహిళలతో మాట్లాడారు. ఉచిత బస్సు ప్రయాణం గురించి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ఆరా తీశారు. చంద్రన్న ప్రభుత్వంలో మహిళలకు పెద్ద పీట వేస్తున్నారని, ఆర్టీసీ బస్సు ప్రయాణం సులభతరంగా ఉందని, ఆనందం వ్యక్తపరిచారు. మహిళలు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, యువ నాయకుడు మంత్రి నారా లోకేష్ బాబు కి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం రైతులకు సొసైటీ ద్వారా యూరియాని అందజేశారు. అంతకుముందు గ్రామస్తులు, రైతులు ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ దంపతులకు ఘన స్వాగతం పలికి శాలువాలు పూలమాలలతో సత్కరించారు. భారీ ఎత్తున బాణా సంచాలు కాల్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య, సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్,క్లస్టర్ ఇంచార్జ్, చేబ్రోలు వసంతరావు, కో క్లస్టర్ ఇంచార్జ్ మాలేపాటి మాల్యాద్రి, ఉప సర్పంచ్ కాటం రమణారెడ్డి, సీనియర్ నాయకులు వనిపెంట సుబ్బారెడ్డి, మంచాల శ్రీనివాసులు నాయుడు, ఏగినేని శ్రీనివాసులు నాయుడు, వెంగప నాయుడు,చెరువు అధ్యక్షులు వేమూరి దొరస్వామి నాయుడు, వెంకటనారాయణ, బి అంకయ్య, చిన్నబయ్య, తమి దల విజయ్, సర్పంచ్ దాట్ల రమణారెడ్డి, మాజీ సర్పంచ్ దాట్ల కృష్ణారెడ్డి, సొసైటీ డైరెక్టర్లు కోడూరు నాగిరెడ్డి, గని శ్రీనివాసులు, దుద్దుగుంట శ్రీనివాసులురెడ్డి, గంగపట్ల హాజరత్, బో రెడ్డి హాజరత్ రెడ్డి, వేమూరి లక్ష్మీనారాయణ, అధికారులు, ఎంపీడీవో శ్రీనివాసులురెడ్డి,ఏడి శేషగిరి, ఏవో వాసు, హెచ్ ఓ షకీల్, ఆర్ ఐ, ఇమ్రాన్ ఖాన్, వీఆర్వో, మేరవలి,పంచాయతీ కార్యదర్శులు, రామారావు, జయలక్ష్మి, సచివాలయం సిబ్బంది. తదితరులు ఉన్నారు.

# రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న కూటమి నాయకులు



**వేంపల్లి -సూర్య వాస్తవం నవంబర్ 24:** వేంపల్లి మండలం లోని పలు ప్రాంతాలలో రైతన్న నీకోసం కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం నాయకులు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలుగుదేశం నాయకులు మాట్లాడుతూ రానున్న ఐదు సంవత్సరాలలో రైతును రాజు చేసేందుకు కూటమి ప్రభుత్వం కంకణం కట్టుకున్నదని రైతులకు మన కుటుంబం ఐదు విధానాలతో కార్యచరణ అమలు చేస్తున్నారని వివరించారు అలాగే రైతులకు 90% శాతం సబ్సిడీ పై బిందు సేద్యలు మరియు సబ్సిడీపై మేలైన విత్తనాలు ఇవ్వనున్నట్లు తెలిపారు అదే విధంగా ఉద్యాన రైతులు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని,పకృతి వ్యవసాయం దాన్యం కొనుగోలు పంట సాగులో ఏఐ డిజిటల్ సేవలు అందిస్తున్నామని అలాగే పంట సాగులో సాటిలైట్ డ్రిప్ టెక్ సాయం చేస్తుందని పాడి రైతులకు ప్రభుత్వం ప్రోత్సాహం ఎల్లవేళలా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రాముని రెడ్డి పట్టణ అధ్యక్షుడు నామమేమకుమార్ స్టేట్ ఫైనాన్స్ మాజీ డైరెక్టర్ ఎస్ఎండి షబ్బీర్ మొదలగు కార్యకర్తలు పాల్గొన్నారు

# పర్వీన్‌భానుకు ముస్లిం మైనార్టీల ఘన సన్మానం



**గోరంట్ల, సూర్య వాస్తవం, నవంబర్ 24:** రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ పర్వీన్ భానుకు గోరంట్ల ముస్లిం మైనార్టీలు మాజీ కో ఆప్షన్ మెంబర్ ,టిడిపి మైనార్టీ నాయకులు షేక్ అజ్మతుల్లా ఆధ్వర్యంలో వారి స్వగృహం నందు ఘనంగా సత్కరించారు, తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తలతో సమావేశంలో పాల్గొనేందుకు విచ్చేసిన డైరెక్టర్ పర్వీన్ భాను షేక్ అజ్మతుల్లా వారి ఇంటిని సందర్శించి తేనేటి విందుకు హాజరయ్యారు, ఈ సందర్భంగా ఆమెను ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో సహకార సంఘం డైరెక్టర్ నబీ రసూల్, అమానుల్లా, అలీ ఖాన్, షౌకత్, నిజామ్ , శ్రీనివాసులు, రఫీక్, అల్లాబకష్,రషీద్ ,చందానీ తదితరులు పాల్గొన్నారు.

# భవాని శంకర్ ఆలయంలో చోరీ



**గోరంట్ల, సూర్య వాస్తవం,నవంబర్ 24:** గోరంట్ల మండలంలోని బూదిలి గ్రామంలో వెలసిన భవాని శంకర్ ఆలయంలో చోరీ జరిగిన సంఘటన ఆదివారం రాత్రిలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు బూదిలి గ్రామంలోని భవాని శంకర్ ఆలయం గోపుర కలశం. ప్రతిష్ట సమయంలో నాలుగు కేజీల ఇత్తడి కలశంలో దాదాపు 40 వేల విలువ తో ఏర్పాటు చేశారు. గుర్తు తెలియని వ్యక్తులు దేవాలయం పైకి ఎక్కి గోపుర కలశాన్ని ఎత్తుకెళ్లారని వాపోయారు, అయితే గ్రామంలో ఇటీవల స్టార్టర్ చోరీలు కేబుల్ వైర్ చోరీలు దొంగతనాలు తరచూ జరుగుతున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో వాహనాల వేలం

## - ప్రభుత్వానికి 9లక్షల30వేల ఆదాయం - ఎక్సైజ్ ఈఎస్ గోవింద నాయక్



**శ్రీ సత్య సాయి బ్యూరో, సూర్య వాస్తవం, నవంబర్ 24:** శ్రీ సత్య సాయి జిల్లాలోని చిలమత్తూరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో సోమవారం వివిధ రకాల వాహనాలను వేలంపాట ద్వారా వేలం వేసినట్లు శ్రీ సత్యసాయి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ గోవింద నాయక్ తెలిపారు. మొత్తం 29 వాహనాలు ఉండగా 26 వాహనాలను వేలంపాటలో పాల్గొన్న వ్యక్తులు దక్కించుకున్నారని మిగిలిన మూడు వాహనాలు స్టేషన్ లోనే ఉన్నాయని తెలిపారు వేలంపాట ద్వారా ప్రభుత్వానికి రూ. 9లక్షల 31వేలు ఆదాయం వచ్చినట్లు గోవింద నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చిలమత్తూరు ఎక్సైజ్ ఎస్సై తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా విప్పరపల్లి సాయిరాం జన్మదిన వేడుకలు





**శ్రీకాళహస్తి, సూర్య వాస్తవం, నవంబర్ 24:** శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన ప్రముఖ క్రిమినల్ న్యాయవాది విప్పరపల్లి సాయిరాం జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అభిమానులు, స్థానిక నాయకులు ఆయనకు పూలదండలు అలంకరించి, పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలియజేశారు. పేదల తరపున ఎన్నో కేసులు ఉచితంగా వాదించి విజయాలు సాధించిన న్యాయవాది సాయిరాం గురించి మాట్లాడిన వారు "పేదల పెన్నిధి, న్యాయదేవత ముద్దుబిడ్డ, న్యాయ కోవిదుడు విప్పరపల్లి సాయిరాం సేవలు అప్రతిహతం. క్రిమినల్ కేసుల్లో న్యాయం కోసం గళమెత్తి పేదవారికి న్యాయం చేకూర్చిన వ్యక్తి" అని ప్రశంసించారు. న్యాయరంగంలో తక్కువ కాలంలోనే ప్రత్యేక గుర్తింపు సంపాదించిన సాయిరాం పలు కీలకమైన కేసుల్లో సాధించిన విజయాలు జిల్లాలో చర్చనీయాంశమయ్యాయి. నాయుడుపేటకు చెందిన షేక్ నజీర్ బాషా మాట్లాడుతూ "నా మిత్రుడు విప్పరపల్లి సాయిరాం నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, శిర్డీ సాయినాథుని, శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని తెలిపారు. కార్యక్రమంలో బుల్లెట్ జయశ్యామ్, పసల సురేష్, పసల నాగరాజు, లక్కమనేని మధుబాబు, కూలి రవికుమార్, సన్నీ, యుగంధర్ రెడ్డి, కాపులూరు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హౌసింగ్‌లో 100 శాతం సర్వే పూర్తి చేయాలి

## - అర్హులైన ప్రతి ఒక్కరినీ యాప్‌లో నమోదు చేయించాలి - ఇల్లు రాలేదన్న ఫిర్యాదులు రావడానికి వీల్లేదు - అధికారులు సమన్వయంతో పనిచేయాలి - ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి.



**నెల్లూరు, సూర్య వాస్తవం, నవంబర్ 24 :** కోవూరు నియోజకవర్గంలో అధికారులు సమన్వయంతో పనిచేసి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంటి స్థలం, ఇళ్ల నిర్మాణాలకు సర్వే పూర్తి చేయాలని కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. సోమవారం నెల్లూరు నగరంలోని విపిఆర్ నివాసంలో హౌసింగ్, ఎంపీడీవోలతో ఆమె సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఇప్పటివరకు సర్వే వివరాలపై ఆమె ఆరా తీశారు. ప్రధాన్‌మంత్రి ఆవాస్ యోజన కింద గ్రామీణ సర్వేకు ఈ నెల 30 చివరి తేదీ కావున.. హౌసింగ్ అధికారులు, ఇతర సిబ్బంది సర్వే పూర్తి చేయాలన్నారు. అర్హులైన వారిని యాప్ నందు నమోదు చేసుకునేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎంపీడీవోలు ప్రత్యేక బాధ్యతగా తీసుకుని ఇందులో భాగస్వాములు కావాలన్నారు. అర్హులైనవారికి ఇంటి స్థలం రాలేదన్న ఫిర్యాదులు రావడానికి వీల్లేదని తేల్చి చెప్పారు. ఒక వేళ అలాంటి ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. కాబట్టి అధికారులు అ ఆరు రోజులు పట్టుదలగా పనిచేసి సర్వే పూర్తి చేసి అర్హులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. సమీక్షలో నియోజకవర్గ హౌసింగ్ అధికారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (FOUNDER -N.ARIF ALI )